ఐలమ్మ తెగువ స్ఫూర్తిదాయకం


బోధన్ పట్టణంలో..


పోతంగల్ మండల కేంద్రంలో..


డొంకేశ్వర్‌లో..


ఆర్మూర్‌లో.. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు


నందిపేటలో..


సాలూరలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్ పర్సన్ అంకు సంధ్య , గ్రామస్తులు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ తెగువ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాటు రజక, దళిత సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొని తెలంగాణ సమాజానికి ఆమె చేసిన సేవల గురించి వి వరించారు. ఐలమ్మ ధైర్య సాహసాలు, పోరాటపటిమ, త్యాగాన్ని గుర్తు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఎడపల్లిలో..


బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో..


ముప్కాల్ మండలం కొత్తపల్లిలో..


కమ్మర్‌పల్లి: బషీరాబాద్‌లో..

క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ



రెంజల్(బోధన్): సాటాపూర్, బోర్గాం గ్రామాల్లో గురువారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. బోధన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు అలీం అహ్మద్‌తో కలిసి తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెంజల్ విండోకు చెందిన సాటాపూర్‌లోని ఎరువుల దుకాణంలో ఈ-పాస్ మిషన్ లేకుండా రైతులకు ఎరువులను విక్రయించడంతో అమ్మకం నిలుపుదల ఉత్తర్వులను అందించినట్లు వివరించారు. అలాగే బోర్గాంలోని అన్నదాత షాపులో రికార్డులు నమోదు చేయకపోవడంతో అమ్మకాలు నిలిపేయాలని నోటీసులను అందించామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



రెంజల్(బోధన్): బోర్గాం, సాటాపూర్, కూనేపల్లి, పేపర్‌మిల్, నీలా గ్రామాలకు చెందిన 8 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీలను కాంగ్రెస్ నేతలు అందించారు. నాయకులు సాయరెడ్డి, జావీదొద్దిన్, గంగాకృష్ణ, పోచయ్య, కార్తీక్, డీలర్ సాయిలు, రవి, భూమన్న, భూమారెడ్డి, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం



బోధన్: సాలూర మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను విచ్చేసిన ఏఎంసీ చైర్ పర్సన్ అంకు సంధ్య దామోదర్ దంపతులకు రజక సంఘ మహిళలు సన్మానించారు. సంఘ గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా లింగం

వర్ని: వర్ని మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా లింగంను గురువారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సాయిలు, కోశాధికారిగా మారయ్య, ఉపాధ్యక్షులుగా బాగయ్య, సాయిలు, సహాయ కార్యదర్శిగా శివమణి, సాయప్ప, సాయవ్వ, కార్యవర్గ సభ్యులుగా గంగారాం, రామప్ప, లక్ష్మి, సాయమ్మను ఎన్నుకున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నందిపేట్ (ఆర్మూర్): సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నందిపేట మండలం వెల్మల్ గ్రామంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్, జీపీ నాయకులు చిన్నగంగాధర్, ఆటో కార్మికులు, భాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు బహుమతులు



ఆర్మూర్: ఆర్మూర్ పట్టణం పెర్కిట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఉత్తమ విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి తనయుడు మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పర్వీన్, పెర్కిట్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్, సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు స్థానిక ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను వితరణ చేశారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఎస్‌వో గంగామణి పాల్గొన్నారు.

ప్రశాంతంగా రేషన్ డీలర్ల ఎంపిక రాత పరీక్ష

బోధన్: రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖాళీగా ఉన్న 18 రేషన్ డీలర్ల భర్తీకి గురువారం బోధన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రాత పరీక్ష నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. 180 మంది అభ్యర్థులకు 179 మంది పరీక్షకు హాజరయ్యారని సబ్ కలెక్టర్ ఆఫీస్ అధికారులు తెలిపారు.

ఆధునిక వ్యవసాయంతో అధిక లాభాలు


పసుపు పంటను పరిశీలిస్తున్న రైతులు

ఆర్మూర్: ఆధునిక సాగు విధానాలు అవలంబించడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవ్చని అంకాపూర్ రైతులు సూచించారు. జగిత్యాల జిల్లా గంభీర్‌రావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ పరస్పర సహకార సంఘం రైతులు అంకాపూర్‌లో వ్యవసాయ క్షేత్రాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అంకాపూర్ రైతులు వారికి వ్యవసాయ విధానాల్లో మెలకువలను సూచించారు. గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించి రైతులతో మాట్లాడారు. ఆదర్శ రైతులు గండెకర్ల దీవరావు, కొదుక రమేష్, మోకెద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను ఇంటి బయట, మురికి కాలువల్లో వేయవద్దని, చెత్తసేకరించే మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ చంద్రిక, సానిటరీ ఎస్సై గజనాంద్, పూర్ణమౌళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ఆర్మూర్: వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దేగాం పీహెచ్‌సీ మలేరియా నోడల్ ఆఫీసర్ బద్రి సంతోష్ సూచించారు. ఆర్మూర్, వేల్పూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. వసతి గృహాలలోని వంట గదులను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్లు పూర్ణ చందర్‌రావు, సుదర్శన, అధ్యాపకులున్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ మండలానికి సంబంధించిన మిషన్ భగీరథ నీటి సరఫరా సహాయకులకు శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని మిషన్ భగీరథ ఏఈఈ బస్వరాజు గురువారం తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి


మాట్లాడుతున్న విండో అధ్యక్షుడు పోల మల్కారెడ్డి

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి విండో అధ్యక్షుడు పోల మల్కారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, ఆదాయ వనరు పెంచుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకోవాలని తీర్మానించారు. ఈ సందర్భంగా బోధన్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో రాజారాం, ఏఈవో జ్యోతి, రైతులు బంజ కామప్ప, పండరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

వరికి రూ.500 బోనస్ ఇవ్వాలి

కమ్మర్‌పల్లి: అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కమ్మర్‌పల్లిలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ లేదని ప్రకటించడం తమ ఎన్నికల ప్రణాళికను గంగలో కలపడమే కాకుండా రైతుకు ద్రోహం చేసిన వారు అవుతారని దుయ్యబట్టారు. నాయకులు అశోక్, బాలయ్య, సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

వారసులకు అవకాశం కల్పించాలి

బోధన్: వీఆర్‌ఏల వారసులకు వెంటనే ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ గురువారం సాలూర తహసీల్దార్ శశిభూషణ్‌కు ఆ సంఘం మండల ప్రతినిధులు వినతి పత్రం అందించారు. 61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏ వారసులకు 81, 85 జీవోల ప్రకారం ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి



బాల్కొండ: సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ కళాజాత ద్వారా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. యువత గంజాయికి దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను వివరించారు.

రేషన్ డీలర్ల కార్యవర్గం

ఆర్మూర్: ఆర్మూర్ మండలంలో రేషన్ డీలర్ల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అబ్దుల్ అజీం, కార్యదర్శిగా కామని నరేష్, కోశాధికారిగా పిప్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గం ఆర్మూర్ తహసీల్దార్ గజానన్‌ను కలిశారు. డీలర్లు బొడ్డు రమేష్, వెంకన్న, గుండెం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటు వద్ద యువకుడి హల్‌చల్

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ రైల్వే గేటు వద్ద గుర్తు తెలియని యువకుడు హల్‌చల్ చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం రైల్వేగేటు పడటంతో గుర్తు తెలియని యువకుడు రైలు పట్టాలపై రాళ్లు పెట్టి రైల్వేట్రాక్‌పై కూర్చున్నాడు. ఆ సమయంలో నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న ఇంజన్ లోకో పైలెట్ పట్టాలపై ఉన్న వ్యక్తిని గమనించి గేట్‌మన్‌రాజుకు సమాచారం అందించి పట్టాలకు కొద్ది దూరంలోనే ఇంజన్‌ను నిలిపివేశాడు. గేట్‌మన్ రాజు వెంటనే యువకుడి వద్దకు వెళ్లగా సదరు యువకుడు గేట్‌మన్‌తో గొడవకు దిగి రాళ్లతో దాడి చేశాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామనడంతో ట్రాక్‌మన్‌తో పాటు స్థానికులు ఆ యువకుడికి చెప్పడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనతో కొంత ట్రాఫిక్ ఏర్పడగా కొంత సేపటికి క్లియరైంది.

సంక్షిప్తం

పోతంగల్ ఎంఈవోగా శంకర్ బాధ్యతల స్వీకరణ

రుద్రూర్: పోతంగల్ ఎంఈవోగా ఎల్.శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంఈవోగా వ్యవహరించిన నాగనాథ్‌కు మోస్రా బాధ్యతలు అప్పగించారు. ఇద్దరు ఎంఈవోలను పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు. పీఆర్‌టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నాగనాథ్, అంజాద్, ప్రభాకర్, సాయిలు పాల్గొన్నారు.

రుద్రూర్ ఎంఈవోగా శ్రీనివాస్

రుద్రూర్: రుద్రూర్ ఎంఈవోగా కట్ట శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పీజీ హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఎంఈవోగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వర్ని ఎంఈవోగా సాయిలు

వర్ని: వర్ని ఎంఈవోగా సత్యనారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ దుర్కి సాయిలు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పారిశుధ్య పనులు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్ వివరించారు. పని చేసిన అనంతరం తప్పనిసరిగా కాళ్లు, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్, ల్యాబ్ టెక్నీషియన్ దిలీప్, సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు ప్రశంసా పత్రం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్తర్ రాణి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి రసూల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పోషణ అభియాన్ పోషణ మాసంలో అంగన్వాడి సెంటర్ నిర్వహణలో సేవలు అందించినందుకు ప్రశంసా పత్రం అందించారు.ఐసీడీఎస్ అధికారులు జ్యోతి, వెంకటరమణమ్మ, నళిని, రామదేవి పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఆర్మూర్: పరిసరాల్లో పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండగలమని క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపూర్ గ్రామస్తులకు, విద్యార్థులకు వివరించారు. చేపూర్‌లో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్ల పెంపకం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ హరీష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం

నందిపేట్ (ఆర్మూర్): స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నందిపేట మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్ శాస్త్రి, వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు అభినందనలు

ఆర్మూర్: మగ్గిడి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన వాలీబాల్ క్రీడాకారులను గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు గురువారం అభినందించారు. జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన డి.శ్రీనివాస్ మెమోరియల్ బాల బాలికల వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానంలో బహుమతి పొందినందుకు ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

క్రీడలతో భవిష్యత్తు బంగారుమయం


వాలీబాల్‌ను సర్వీస్ చేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: క్రీడలతో యువత భవిష్యత్తు బంగారుమయం అవుతుందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో గురువారం నిర్వహించిన ఎస్జీఎఫ్ మండల అంతర పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు.క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఎస్జీఫ్ కార్యదర్శి నాగమణి, ఎంఈవో ఆంధ్రయ్య, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజశ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు దేవేందర్, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాజేశ్వర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


వేల్పూర్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తూ..

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల అంతర పాఠశాలల క్రీడా పోటీల్లో మార్చ్‌పాస్ట్‌లో విజేతలుగా నిలిచిన పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కమ్మర్‌పల్లి, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో శ్రీవిద్యాసాయి హైస్కూల్ మొదటి స్థానంలో నిలిచాయి.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

వేల్పూర్: చాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనిత అని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వేల్పూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివగౌరి రజక సంఘం సభ్యులు దేవేందర్, లక్ష్మణ్, జైపాల్, శ్రీనివాస్, చంటి పాల్గొన్నారు.

సంఘం నష్టాన్ని బాధ్యుల నుంచి రికవరీ చేయాలి

- సహకార సంఘం సభ్యుల డిమాండ్

రుద్రూర్ : సహకార సంఘం నష్టాలకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, బాధ్యుల నుంచి రికవరీ చేయాలని పోతంగల్ విశాల సహకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సంఘం మహాజన సభ గురువారం విండో చైర్మన్ శాంతేశ్వర్ పటేల్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీవో శ్రీనివాస్ రావ్ హాజరయ్యారు. సభ్యులు మాట్లాడుతూ.. సంఘ కార్యదర్శి నిర్లక్ష్యం, పాలకవర్గం అలసత్వం కారణంగా సహకార సంఘానికి నష్టాలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం నష్టాల్లో ఉంటే వార్షిక నివేదికలో రూ.93 లక్షలు నికర లాభంలో ఉన్నట్టు ఎందుకు చూపించారని కార్యదర్శిని నిలదీశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీసీవో శ్రీనివాస్‌రావ్‌ను కోరారు. సభ్యుల కోరిక మేర కు 51 ఎంక్వైరీ నివేదికను డీసీవో శ్రీనివాస్ రావ్ వె ల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్, ఉద్యోగుల పీఎఫ్ సకాలంలో చెల్లించనందున పెనాల్టీ కట్టినట్టు నివేదికలో ఉన్నట్టు పేర్కొన్నారు. బైలా కూడా ఉల్లంఘించారని తెలిపారు. మాజీ ఎంపీపీలు పుప్పాల శంకర్, గంధపు పవన్, మాజీ సర్పంచ్‌లు మండల దిలీప్, వర్ని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు


కమ్మర్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి బర్త్‌డే కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, జిల్లా మైనారిటీ వర్కింగ్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ రఫీ, ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, నాయకులు పాషా, బుచ్చిమల్లయ్య, నిమ్మ రాజేంద్ర పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవీపేట: ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం ప్రాప్తిస్తుందని ఐసీడీఎస్ నిజామాబాద్ సీడీపీవో స్వర్ణలత సూచించారు. నాగేపూర్ రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పోషణ్ మాసంలో ఆమె మాట్లాడారు. ఆకు కూరలు, కాయగూరలతో పాటు పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో నాగనాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, రాధలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

ఆర్మూర్: గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చి విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ఏరియా సూపర్‌వైజర్ నళిని సూచించారు. గోవింద్‌పేట్ అంగన్‌వాడి కేంద్రంలో ఐసీడీఎస్ మండల సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్‌ను గురువారం నిర్వహించారు. సీమంతాలు చేశారు. అంగన్‌వాడి ఉపాధ్యాయులు బేల్దారి లక్ష్మి, గోలి కరుణ, జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అన్నదాతలు పరుగో పరుగు



బాల్కొండ: కష్టపడి పండించిన పంటలను ఆరబెట్టుకోడానికి అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. బాల్కొండ పరిధిలో గురువారం మధ్యాహ్నం మళ్లీ వాన దంచి కొట్టడంతో అన్నదాతలు ఉరుకులు, పరుగులు పెట్టారు. రోడ్లపై ఆరబెట్టిన మక్కలపై టార్పాలిన్లు కప్పేలోపే మక్కలు తడిసి ముద్దయ్యాయి. వారం రోజుల నుంచి కంటి మీద కునుకు లేకుండా వాన మక్కలను వెంటాడుతోంది. నిత్యం ఇలానే వర్షం కురిస్తే మొలకెత్తే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	దేవర (తెలుగు) - 9.30, 4.05 10.40, మత్తు వదలరా - 2 (తెలుగు) - 1.05, 7.40
స్క్రీన్-2	దేవర(తెలుగు)-8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-3	దేవర (తెలుగు) - 7.40, 11.15, 2.50, 6.25, 10.00
స్క్రీన్-4	దేవర (తెలుగు) - 8.40, 12.15, 3.50, 7.25, 11.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ధ (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్-4	చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ధ(హిందీ)-3.15, ప్రేమాభి షేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తు వదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ధ (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

అభివృద్ధి పనులపై చర్చ

నవీపేట: మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న అధ్యక్షతన గురువారం జరిగిన మహాజన సభలో రైతులు అభివృద్ధి పనులపై చర్చించారు. పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, సీఈవో మహేష్‌గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.